భారత్ సమాచార్.నెట్

BHARATH SAMACHAR DIGITAL

13, సెప్టెంబర్ 2026, ఆదివారం

భారత్ సమాచార్

# వరద చేరిన ఇంటిని పరిశీలించిన సర్పంచ్




**భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నైనాల గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ఆకుల ప్రమీల ఇంట్లోకి వరద నీరు చేరింది. దీంతో ఇంట్లోని నిత్యావసర సరుకులతో పాటు ఇతర వస్తువులు తడిసిపోయాయి.

విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ యాసం సంధ్య రమేష్ వెంటనే బాధితురాలి ఇంటిని సందర్శించారు. ఇంట్లోకి వరద నీరు చేరిన పరిస్థితిని పరిశీలించి, జరిగిన నష్టంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

భారీ వర్షం కారణంగా జరిగిన నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి సహాయం అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానని సర్పంచ్ యాసం సంధ్య రమేష్ భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

సర్పంచ్ వెంట ఆమె భర్త, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్ ఉన్నారు.

© 2026 Bharath Samachar